ఇంటర్‌లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా

ఆత్మకూరు: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ విద్యార్థి కాశీసురేంద్ర 384/470 మార్కులు సాధించాడు. బైపీసీలో షాహిన్ 364/440, సీఈసీలో సిరివెన్నెల 395/500, హెచ్ఈసీ షేక్‌పర్వీన్ 462/500 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో షాహిద్ 813/1,000, బైపీసీలో మనోజ్ 844/1,000, సీఈసీలో భూమిక 726/1,000, హెచ్ఈసీలో సాయిగాయత్రీ 858/1,000, ఒకేషనల్ మొదటి సంవత్సరంలో సజ్రిన్ 478, రేష్మ 466, రాణి 460, అనిల్ 414, సెకండియర్‌లో హైమావతి 931, బిందు 931, ప్రవల్లిక 916, హర్షవర్ధన్ 916, శ్రావణి 803 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు తెలిపారు. కాగా కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 94 శాతం, రెండవ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేకాధికారిణి శ్యామల తెలిపారు.

» **వెలుగోడు:** ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థినులు అమ్మాయిలు హవా కొనసాగించారు. సెకండ్ ఇంటర్ బైపీసీలో సయ్యద్ తన్వీర్ జాకీరా 967, షేక్ రుక్సానా 919, షేక్ అయిషాబీబీ 819 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. అలాగే ఏపీ మోడల్ స్కూల్‌లో 67.65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు.




తన్వీర్ జాకీరా, షేక్ రుక్సానా, షేక్ అయిషాబీబీ

» **మహానంది:** ఇంటర్ ఫలితాల్లో తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్ బాలికలు పైచేయి సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీలో మధురూప 420, ఎంపీసీలో ఎం.సుజిత 413, బైపీసీలో శ్రీవిద్య 398 మార్కుల సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు. రెండో సంవత్సరం ఇంటర్ ఎంపీసీలో లావణ్య 892, బైపీసీలో దివ్యశ్రీ 809, సీఈసీలో రహమాన్ 771 మార్కులు సాధించారన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొదటి సంవత్సరంలో 12 మందికి ఐదుగురు, రెండో సంవత్సరం ఇంటర్లో 11 మందికి ఆరుగురు పాసైనట్లు ప్రిన్సిపాల్ హర్షిత తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఇంటర్‌లో నందిని 338, సెకండ్ ఇయర్‌లో భవిత 888 మార్కులు సాధించారన్నారు.

» బండిఆత్మకూరు ఏపీ మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం ఇంటర్ ఎంపీసీలో శిరీష 429 మార్కులు, బైపీసీలో ఎస్.మధులత 409, సీఈసీలో లావణ్య 386 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ తెలిపారు. రెండో సంవత్సరం ఇంటర్ ఎంపీసీలో అయేషా సిద్ధిఖ 902, బైపీసీలో ఆశాజ్యోతి 944, సీఈసీలో మహేష్ 880 మార్కులు సాధించారన్నారు. కేజీబీవీలో మొదటి సంవత్సరం ఇంటర్‌లో 21 మందికి గానూ 9 మంది, రెండో సంవత్సరంలో 12 మందికి గానూ ఏడుగురు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ దాక్షాయణి తెలిపారు.



డి.లావణ్య, భవిత



ఆశాజ్యోతి ఆయేషా సిద్ధిఖ

» **మిడుతూరు:** స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సలీంబాషా తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ధరణి 441, బైపీసీలో భారతి 428, సీఈసీలో సమీర 421 మార్కులు సాధించారన్నారు. సెకెండ్ ఎంపీసీలో మహి 967, బైపీసీలో గాయత్రి 941, సీఈసీలో మహబూబ్‌బాషా 930, ఎంఈసీలో యాకబ్ 553 మార్కులు సాధించారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 46 మందికి 27 మంది, ద్వితీయ సంవత్సరంలో 24 మందికి 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో సుమంత్ 871 మార్కులు సాధించినట్లు తెలిపారు. కేజీబీవీలో ప్రథమ సంవత్సరంలో ఆరుగురు విద్యార్థినులకు ముగ్గురు, ద్వితీయ సంవత్సరంలో 9 మందికి ఏడుగురు విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ విజయలక్ష్మి తెలిపారు.








మహి గాయత్రి మహబూబ్ బాషా యాకబ్ ధరణి భారతి సమీర







రేవతి శశికళ వెంకటశివ మంజుల సుస్మిత శృతి

» **పాములపాడు:** ఇంటర్ ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ బైపీసీలో రేవతి 926/1,000, ఎంపీసీలో శశికళ 914/1,000, సీనియర్ సీఈసీలో వెంకటశివ 842/1,000, జూనియర్ బైపీసీలో మంజుల 418/440, జూనియర్ ఎంపీసీలో సుస్మిత 443/1000, జూనియర్ సీఈసీలో శృతి 379/500 మార్కులు సాధించిచినట్లు ప్రిన్సిపాల్ నాగరవీంద్ర తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ 20 మందికి గానూ 8 మంది, జూనియర్ ఇంటర్‌లో 29 మందికి గాననూ 8 మంది ఉతీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు.






గొడుగు కావేరి ఆఫ్రీన్‌భాను గని శశికళ భానుప్రకాష్ మధుప్రియ


తల్లిదండ్రులతో అడ్డాకుల లతాశ్రీ

» **పగిడ్యాల:** ఇంటర్ ఫలితాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రమణమ్మ తెలిపారు. సీనియర్ బైపీసీలో ఎం.మేఘన 971, ఎంపీసీలో అడ్డాకుల లతాశ్రీ 923 మార్కులు సాధించారన్నారు. ఆదర్శ పాఠశాలలో జూనియర్ ఎంపీసీలో గొడుగు కావేరి 425, బైపీసీలో ఆఫ్రీన్‌భాను 391, సీనియర్ బైపీసీలో గని శశికళ 943, ఎంపీసీలో పి.భానుప్రకాష్ 915 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. కేజీబీవీ ఫస్టియర్ ఎంపీసీలో ఆరుగురికి గానూ ఒకరు, సెకండ్ ఇయర్‌లో 10 మందికి గానూ ఐదుగురు పాసైనట్లు ప్రత్యేక అధికారి ఉష తెలిపారు.

» **నందికొట్కూరు:** ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 67 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ షేక్షావలి తెలిపారు. ఎంపీసీలో మధుప్రియ 793 మార్కులు సాధించిందన్నారు. నంది జూనియర్ కళాశాలలో బైపీసీలో అంకితకుమారి 986 మార్కులు సాధించింది.

» **జూపాడుబంగ్లా:** ఇంటర్ ఫలితాల్లో జూపాడుబంగ్లా గురుకుల, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల విద్యార్థులు సత్తా చాటారు. గురుకుల పాఠశాలలో సీనియర్ ఇంటర్ బైపీసీలో నిరంజన్‌రెడ్డి 970, ఎంపీసీలో దేవరాజు 960 మార్కులు సాధించారు. కేజీబీవీలో జూనియర్ ఇంటర్‌లో 77 శాతం, సీనియర్ ఇంటర్‌లో 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ యశోద తెలిపారు. మోడల్ స్కూల్‌లో 46 మందికి గానసూ 33 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు.

క్లుప్తంగా

అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

శ్రీశైలంటెంపుల్: ఈ నెల 26న అమ్మవారికి కుంభోత్సవం నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో పూజాదికాలు జరిపించారు. అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థాన ఈఓ డి.పెద్దిరాజు దంపతులు, ఏఈఓ హరిదాసు, స్వామివారి ఆలయ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ అందజేత

వెలుగోడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెనరా బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ.28,750 విలువ చేసే స్పోర్ట్స్ కిట్‌ను శుక్రవారం అందజేశారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ నూన్సవత్ సూర్యదేవా నాయక్ సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రవిశంకర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

పాములపాడు/కొత్తపల్లి: మరమ్మతుల కారణంగా పాములపాడు, కొత్తపల్లి మండలాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ అబ్దుల్‌అబీద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రెండవ శనివారం అన్ని సబ్ స్టేషన్లలో మెయింటెనెన్స్ పనుల కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పాతముచ్చుమర్రిలో హోమాలు


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పగిడ్యాల: మండలంలోని పాత ముచ్చుమర్రిలో నూతనంగా నిర్మించిన సీత, రామ, లక్ష్మణ, ఆంజనేయ, వాల్మీకి మహర్షి ఆలయాల ప్రతిష్టోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో అభిషేక హోమాలు నిర్వహించారు. పూజల్లో డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, డాక్టర్ ఉషారాణితో పాలు పలువురు భక్తులు పాల్గొన్నారు.

పోలీసు కవాతు

మహానంది: మహానంది, గోపవరం, బుక్కాపురం గ్రామాల్లో శుక్రవారం బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ నాగేంద్రప్రసాద్ సూచించారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, బెదిరించినా తమకు సమాచారం అందించాలన్నారు.

- బండిఆత్మకూరు మండలంలోని ఏ.కోడూరు, పార్నపల్లె, ఎర్రగుంట్ల, కాకనూరు, పెద్దదేవలాపురం, చిన్నదేవలాపురం, నారాయణపురం, బండిఆత్మకూరు గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించామన్నారు. అలాగే బండిఆత్మకూరులో ఎస్ఐ మల్లికార్జున వాహనాల తనిఖీ నిర్వహించారు.

వలంటీర్ల రాజీనామా


ఎంపీడీఓ విజయరావుకు రాజీనామా పత్రం అందిస్తున్న వలంటీర్లు

మహానంది: బండిఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామంలో శుక్రవారం 18 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ విజయరావును కలిసి అందించారు.

ఆత్మకూరు: మండలంలోని గొల్ల రామాపురం, కొట్టాల చెరువు, శ్రీపతిరావుపేట, కృష్ణాపురం, సిద్దాపురం, బాపునంతపురం, నల్లకాలువ, ముస్తపల్లి తదితర గ్రామాలకు చెందిన 98 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శివశంకర్‌వర్మకు అందజేశారు.


రాజీనామా చేసిన ఆత్మకూరు మండలానికి చెందిన వలంటీర్లు

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు: విద్యార్థుల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తున్నారని, అలాంటి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దినేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ధనుంజయ మీటింగ్ హాల్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫైనల్ పరీక్షల పేరుతో బలవంతంగా అధిక ఫీజు వసూలుకు కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తెరలేపాయన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు సాయి, వెంకటేష్, ధనుష్, భరత్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

నందికొట్కూరు: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ సుభాన్ సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం నుంచి పుర వీధుల వెంట పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఓటు అమ్ముకోవద్దని, నిజాయతీగా ఓటు వేయాలని ప్రమాణం చేయించారు. కేజీ రోడ్డుపై మానవహారం ఏర్పడ్డారు. కార్యక్రమంలో టౌన్ సీఐ ప్రకాష్‌కుమార్, డాక్టర్ షైనీ ప్రియాంక, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, మెప్మా సీఎంఎం శాంతకుమారి, మున్సిపాలిటీ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ నిర్భయంగా వినియోగించుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, సీఐ లక్ష్మీనారాయణ సూచించారు. శుక్రవారం ఓటు ప్రాధాన్యతపై మున్సిపల్ కార్యాలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం, కొత్త బస్టాండ్, మీదుగా గౌడు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న తమకు నచ్చిన నాయకుడికి ఓటు వేసుకోవచ్చన్నారు. ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ, మున్సిపల్ కమిషనర్

పథకాలు ఇంటికే రావాలంటే ఫ్యాన్‌కు ఓటేయండి

- శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికొట్కూరు: పథకాలు ఇంటికే రావాలంటే ఫ్యాన్‌కు ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని సంగయ్యపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు మోసాలను వివరిస్తూ, ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు చేస్తూ వలంటీర్ సేవలు కావాలన్నా, ప్రభుత్వ పథకాలు కొనసాగాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు హమీద్, కృష్ణ, లాలు, సురేష్, నాయబ్, రవూఫ్, పార్టీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, జిల్లా నాయకులు ఉస్మాన్‌బేగ్, అబుబక్కర్, నాయకులు చంద్రమౌళి, శాలు, గఫార్, నజీర్ అహ్మద్, జబ్బార్, ఆర్ట్ శ్రీను, షేక్షావలి, రమణారెడ్డి, శ్రీకాంత్, కుర్వ శ్రీను పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

పల్లకీలో విహరించిన మహానందీశ్వరుడు


పల్లకీలో స్వామివారికి హారతి ఇస్తున్న పండితులు

మహానంది: మహానందిలో కొలువైన గంగ, కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి దంపతులకు శుక్రవారం రాత్రి పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, అర్చకులు స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి పల్లకీలో కొలువుంచారు. పూజల అనంతరం ఆలయ ప్రాకారాల్లో పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు.

రమణీయం..రథోత్సవం


భక్తుల మధ్య సాగుతున్న రథోత్సవం

కొత్తపల్లి: మండలంలోని దుద్యాల గ్రామంలో లక్ష్మీ సమేత వేణుగోపాల స్వామి, పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల రథోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈఓ కార్తీక్, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పురోహితులు బాలసుబ్రమణ్యం సమక్షంలో రథోత్సవ సాగింది. ముందుగా దేవాతామూర్తుల విగ్రహాలను నందివాహనంపై కొలువుంచి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తుల విగ్రహాలను రథంలో ఆశీనులను చేసి రథోత్సవ నిర్వహించారు. రథం ముందు నందివాహనంపై దేవతా మూర్తుల విగ్రహాలను ఊరేగించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

సారా విక్రేత అరెస్టు

నందికొట్కూరు: సారా విక్రయిస్తున్న పట్టణానికి చెందిన నీలిషికారి విజయ్‌ను అరెస్ట్ చేసినట్లు వెంకటరమణ తెలిపారు. అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గొల్ల గోపాల్(63) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తదితరులు గ్రామానికి చేరుకుని గోపాల్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వంద శాతం ఉత్తీర్ణత

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల సీనియర్ ఇంటర్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 95 శాతం ఉత్తీర్ణత పొందారు. సీనియర్ బైపీసీలో ఎల్.విజయ్‌కుమార్ నాయక్ 957 మార్కులు, దుంగావత్ సోమేశ్వరనాయక్ 929 మార్కులు, సీనియర్ ఎంపీసీలో కొర్రా గౌతంనాయక్ 944 మార్కులు, ముదే సుధాకర్ నాయక్ 931 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్.జి.కిశోర్ బాబు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 61 శాతం, జూనియర్ ఇంటర్‌లో 57 శాతం, ఒకేషనల్ సీనియర్‌లో 69 శాతం, జూనియర్‌లో 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. గిరిజన గురుకుల కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 88 శాతం, జూనియర్ ఇంటర్‌లో 64 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సున్నిపెంటలో ఆరోగ్యసురక్ష


మహిళను పరీక్షిస్తున్న వైద్యురాలు

శ్రీశైలంప్రాజెక్ట్: మండల కేంద్రం సున్నిపెంటలో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. సచివాలయం–3 వద్ద పంచాయతీ కార్యదర్శి బాలూనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్లు 422 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఇచ్చారు. ఒకరిని మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి వరప్రసాద్‌రెడ్డి, డాక్టర్లు ఎ.బొజ్జిరెడ్డి, ఆర్.శ్రీవాణి, అష్టమాలజీ అసిస్టెంట్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి భక్తులకు చల్లగా...!

- క్యూలైన్ల వెంట సమ్మర్ మ్యాట్‌లు


మహానందిలో క్యూలైన్ల వెంట నీడ కోసం సమ్మర్‌మ్యాట్ వేస్తున్న సిబ్బంది

మహానంది: మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చే భక్తులు ఎండ వేడిమికి గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఆలయంలోని క్యూలైన్లు, గోసేవ ప్రాంగణాల్లో నీడ కలిస్తూ సమ్మర్‌మ్యాట్లు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

120 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక


ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

వెలుగోడు: పట్టణానికి చెందిన 120 టీడీపీ సానుభూతి కుటుంబాలు ఆ పార్టీని వీడి శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీ నేతలు తెలుగు బింగి శ్రీనివాసులు, ప్రతాప్, కిరణ్, వెంకటరాముడు, ఖయ్యూం, లక్ష్మయ్య, రాముడు తోపాటు 120 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, వారికి శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో తమ కుటుంబాలు లబ్ధి పొందాయని, నవరత్నాలకు ఆకర్షితులమై తాము పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ రాఘవరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపం రెడ్డి, నాయకులు తెలుగు అంకన్న, గోవిందు, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, షంషీర్ అలీ, సర్పంచ్ వేల్పుల జయపాల్ పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం


అల్లూరులో వైఎస్సార్‌సీపీ నాయకులతో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, దారా సుధీర్

నందికొట్కూరు రూరల్: సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యమని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అల్లూరు చెంచిరెడ్డిని అసెంబ్లీ అభ్యర్థి దారా సుధీర్, సిద్ధార్థరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని వారు కోరారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఎక్కలదేవి చంద్రమౌళీ, తువ్వా శివరామక్రిష్టారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రతి ఇంటా సంక్షేమం

పాములపాడు: జగనన్నతోనే ప్రతి ఇంటా సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్టకందాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకుల మోసపూరిత హామీలను నమ్మొద్దని, తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, సర్పంచు చింతల నారాయణ, ఎంపీటీసీలు ముర్తుజావలి, సురేష్, నాయకులు నారాయణరెడ్డి, యుగంధర్‌రెడ్డి, కోట్ల నాగేశ్వరరెడ్డి, మధుసూదన్‌రావు, చౌడయ్య, రామక్రిష్టారెడ్డి, ప్రతాపరెడ్డి, బాలీశ్వరరెడ్డి, గోపాల్, మహానందిరెడ్డి, బాలునాయక్, ఉశేన్, ప్రభాకర్, లచ్చలగౌడు, ఓబన్నగౌడు పాల్గొన్నారు.